క్లుప్తంగా

ప్రత్యేక పూజలు



తరిగొప్పుల: మండలంలోని బొంతగట్టు నాగారంలో ఏడుపోచమ్మ దేవతకు నాయకులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ శాశ్వత చైర్మన్ కేసిరెడ్డి సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే మినీ సమ్మక్క–సారలమ్మ ఉత్సవ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. జుంలాల్‌నాయక్, రాంరెడ్డి, విజయలక్ష్మా, రవీందర్‌రెడ్డి, రాణా ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేముల రోహిత్‌కు నివాళి

జనగామ రూరల్: హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీలో చదువుకుంటున్న వేముల రోహిత్ మతోన్మాదుల వేదింపులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు తూటి దేవదానం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో వేముల రోహిత్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రోహిత్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలోని కాషాయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. యాదగిరి, లలిత, శ్రావణ్‌కుమార్, వినోద్‌కుమార్ ఉన్నారు.

అభివృద్ధికి సహకరించండి

బచ్చన్నపేట: గ్రామస్తులు అందరూ గ్రామాభివృద్ధికి సహకరించాలని, అప్పుడే పల్లెలు పట్టణాలు అవుతాయని మండలంలోని మన్సాన్‌పల్లి సర్పంచ్ పంజాల తార అన్నారు. మంగళవారం గ్రామంలోని జీపీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ ఒకే తాటిపై ఉండాలన్నారు.

ఆర్థికసాయం

జనగామ రూరల్: మండలంలోని వడ్లకొండలో కురుమ సంఘం సభ్యుడు చిన్నం భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గ్రామ కురుమ సంఘం సభ్యులు రూ.5,200 ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. రాజు, సత్తయ్య, రమేష్, అశోక్, సత్యం, మల్లేష్, రవి, మహేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నర్మెట: మండలకేంద్రంలోని కేఎస్‌ఆర్ గార్డెన్స్‌లో గోపా మండల శాఖ అధ్యక్షుడు గోపగోని విజయ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరగోని కరుణాకర్, ఉపాధ్యక్షులు చంద్రమౌళి, ప్రభాకర్, కార్యదర్శి రాజు గౌడ్, కోశాధికారి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి బాలచందర్, రంగు మురళి, కరుణాకర్ పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి

జఫర్‌గఢ్: మేజర్ గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యాన మండల కమిటీ సమావేశాన్ని గుండెబోయిన రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ జఫర్‌గఢ్ మేజర్ జీపీలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందన్నారు. సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి, పీఆర్ ఏఈ నకిలీ బిల్లులు సృష్టించి రూ.25 లక్షల నిధులు స్వాహా చేశారన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా విచారణకు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు. నాయకులు కాట సుధాకర్, ఎండి షబాన, యాతం సమ్మయ్య, నక్క యాకయ్య, సుధాకర్, ఎస్‌కే ఎక్బాల్ పాల్గొన్నారు.

వర్గీకరణపై స్పష్టత ఇవ్వాలి

జనగామ రూరల్: బీజేపీ ప్రభుత్వం వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి నేటికీ ఆదిశగా అడుగులు వేయకపోవడం దారుణమని ఎంఎస్‌ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ అన్నారు. మంగళవారం మందకృష్ణ ఆదేశాల మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ మాదిగలకు ఇచ్చిన హామీ 9 ఏళ్లు గడుస్తున్నా పార్లమెంట్‌లో బిల్లు పెట్టకపోవడం వారిని విస్మరించడమే అన్నారు. తక్షణం వర్గీకరణపై తేల్చాలని అన్నారు. రాజశేఖర్, చుంచు రాజు, నిర్మాల భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ విగ్రహం కాళ్లకు పగుళ్లు



దేవరుప్పుల: ఏళ్ల క్రితం మండలంలోని సీతరాంపురంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహ కాళ్లు పగుళ్లు ఇచ్చారు. కోతుల బెడదతో విగ్రహం శిథిలావస్థకు చేరుకొని కూలే దశలో ఉంది. ఈ విషయమై సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ మాట్లాడుతూ గాంధీజీ విగ్రహం శిథిలమవుతున్న తరుణంలో అదే చోట కొత్త విగ్రహం ఏర్పాటు కోసం చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



నర్మెట: ఎంపీపీకి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది



కొడకండ్ల: ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న తహసీల్దార్ చంద్రమోహన్



లింగాలఘణపురం: నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎంపీపీ చిట్ల జయశ్రీ



బచ్చన్నపేట: అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి నవీన్‌కుమార్

నర్మెట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకన్న తెలిపారు. ఈనెల 19 నుంచి 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10 వరకు నర్మెట గ్రామపంచాయతీలో కంటి పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఎంపీపీ తేజావత్ గోవర్దన్‌కు కంటి పరీక్షలు చేశారు. ఎంపీడీఓ ఎండీ ఖాజామొయిద్దీన్, తహసీల్దార్ బైరెడ్డి రాజేష్, వైద్యాధికారులు కిషోర్, అశోక్, హెచ్‌ఎస్ భాగ్య, ఏఎన్‌ఎంలు సుల్తానా, కరుణ, ఆప్తాలమిస్ట్ కరుణాకర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ మహమూద్, పంచాయతీ కార్యదర్శి దండెబోయిన శ్రీనివాస్, చిర్ర వెంకట్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సహకరించాలి

కొడకండ్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తహసీల్దార్ కోల చంద్రమోహన్ కోరారు. మంగళవారం కొడకండ్ల, రామవరం క్లస్టర్‌లతో కంటి వెలుగు ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించి మాట్లాడారు. గురువారం నుంచి 100 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో దృష్టి లోపాలున్న వారంతా కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేందర్‌నాయక్, డాక్టర్లు రజనీకాంత్, విష్ణు, ఎంపీఓ శ్రీనివాస్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

లింగాలఘణపురం: కంటివెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికారులు తగిన చర్య తీసుకోవాలని ఎంపీపీ చిట్ల జయశ్రీ ఆదేశించారు. మండలంలోని నెల్లుట్ల ఉన్నత పాఠశాలలో ఈ నెల 19 నుంచి ప్రారంభమయ్యే కంటి వెలుగు ఏర్పాట్లను మంగళవారం ఆమె పరిశీలించారు. అందుకు సంబంధించిన మాక్ డ్రిల్ నిర్వహించారనీ ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జున్, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసురెడ్డి, ఏఈ పీఆర్ శ్రీనివాసు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది తో పాటు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఆలింపూర్‌లో గ్రామస్తులకు కంటివెలుగుపై అవగాహన కల్పించారు. అలాగే కంటి వెలుగు కేంద్రాలను కూడా పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ బాల్‌రెడ్డి, మండల వైద్యాధికారి నవీన్‌కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ హర్షం



కలెక్టర్‌కు క్యాలెండర్‌ను అందజేస్తున్న నాయకులు

జనగామ: ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేసిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఈఓ నరసింహారెడ్డిని సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన క్యాలెండర్ డైరీని అందించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి మదూరి వెంకటేష్, వివిధ మండలాల బాధ్యులు ఆగయ్య, శ్రీనివాస్, నాగరాజు, నర్సింహులు, గోవర్ధన్ రెడ్డి, రవీందర్, ఉప్పలయ్య, నర్సింహులు, వీర్యానాయక్ పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామికి పట్టువస్త్రాలు అందజేత



పట్టువస్త్రాలు సమర్పించేందుకు వెళ్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

జఫర్‌గఢ్: ఉమామహేశ్వర, భక్త ఆంజనేయస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మనపల్లి మధుశర్మ నేతృత్వంలో మండలంలోని కూనూర్ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామికి మంగళవారం పట్టువస్త్రాలు అందజేశారు. ఉదయాన్నే గ్రామస్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు ఊరేగింపుగా ఐనవోలు వెళ్లారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను సమర్పించారు. తరలివెళ్లిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ నెల్లుట్ల అజయ్‌కుమార్, సర్పంచ్ ఇల్లందుల కుమార్, ఎంపీటీసీ సంధ్యశ్రీనివాస్, పల్లెపాటి జైపాల్‌రెడ్డి, చేగొండ రమేష్, నరహరి, పూజారి సదాశివుడు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దేవరుప్పుల: సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



జనగామ రూరల్: సమ్మేళనంలో 2003-04 బ్యాచ్.

దేవరుప్పుల : మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌కు చెందిన 2000–01 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని అక్షర గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. పెండెం సత్యనారాయణ అధ్యక్షత 22 ఏళ్ల నాటి బాల్యమిత్రులు కలుసుకొని చిన్ననాటి స్మృతులు, అనుభవాలను పూర్వఉపాధ్యాయులతో కలిసి పంచుకున్నారు. పూర్వగురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. రామాచారీ, శ్రీను, పుల్లయ్య, వీరబ్రహ్మం, నర్సింహులు, దయాకర్, మల్లేశ్, సతీశ్, సోమన్న, భాస్కర్ పాల్గొన్నారు.

పట్టణంలో..

జనగామ రూరల్: పట్టణంలోని ఇవాన్ డగ్లస్ స్కూల్ 2003–04 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యనేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్థల కేటాయింపుపై సమావేశం



మాట్లాడుతున్న సర్పంచ్ విజయ్‌మనోహర్

లింగాలఘణపురం: మండల కేంద్రంలో ఆదర్శ ఏనెబావి రైతు సహకార ఉత్పత్తిదారుల కంపెనీ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయ్‌మనోహర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. సుమారు రూ.50 లక్షలతో నిర్మించే భవనానికి రెండు ఎకరాల స్థలం మండల కేంద్రంలో కేటాయించాలని సర్పంచ్‌ను కోరారు. ఆదర్శ ఏనెబావి రైతు సహకార ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్ పరకాల కృష్ణ, డైరెక్టర్లు ఆకుల రవి, మైలారం వెంకన్న, ఐలేని రాంరెడ్డి, ముబ్బు మల్లేశం, నేలతల్లి రైతు సహకార సంఘం చైర్మన్ మంద రాములు, డైరెక్టర్లు పప్పు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, సీఎస్‌పీ ప్రతినిధి యాదవరెడ్డి, సీఈఓలు గిరిబాబు, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పరశురామ్

జనగామ రూరల్: గణతంత్ర దినోత్సవంలో అంబేడ్కర్ ఫొటో పెట్టాలని అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్యకు వినతిపత్రం అందజేశారు. గతంలో గణతంత్ర వేడుకల్లో చిత్రపటం ఏర్పాటు చేయాలని అమరణ నిరాహార దీక్ష చేయగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, అప్పటి కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి దీక్ష విరమింపజేసి సర్క్యులర్ జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివలింగయ్య వెంటనే సర్క్యులర్ జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రసాద్, ఆశీర్వాదం, కనకరాజు, రాజు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేందుకే వార్డుల పర్యటన



సమస్యలు తెలుసుకుంటున్న సర్పంచ్ రవి

చిల్పూరు: గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకుని పరిష్కరించేందుకే వార్డుల పర్యటన చేపట్టినట్లు సర్పంచ్ ఏదునూరి రవీందర్ తెలిపారు. మండలంలోని లింగంపల్లిలో మంగళవారం ప్రజాసమస్యలు–వార్డుల పర్యటన పేరుతో 1వ వార్డు సభ్యురాలు గొడుగు సునీతతో కలిసి ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉన్నారు, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా తెలుసుకొని అన్ని వార్డుల్లో పర్యటన పూర్తయ్యాక ఒక్కో సమస్య తీర్చేందుకు కృషిచేస్తానని అన్నారు. ఉప సర్పంచ్ కంకటి రాజన్న, వార్డు సభ్యులు రచ్చ కృష్ణవేణి, గాజుల రజిని, కండ్లకోలు బాలరాజు, గొడుగు ఎల్లయ్య, కందుకూరి రమ, తుత్తురు రజిత, ఆవుల మంజుల, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కారోబార్ రొయ్యల నర్సింహులు, చాతెల్లి రజాక్, శోభ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్



చెక్కు అందజేస్తున్న రమణారెడ్డి

బచ్చన్నపేట: పేదల పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలుస్తున్నారని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో అన్ని వసతులను సీఎం కల్పిస్తున్నారని అన్నారు. సర్పంచ్ మల్లారెడ్డి, వెంకట్‌గౌడ్, నాయకులు గిరబోయిన అంజయ్య, దూడల కనుకయ్య, ఉపేందర్, షబ్బీర్, ఇస్తారి, సిద్ధిరాములు, వెంకట్‌గౌడ్, నరేందర్, తిరుపతి, మల్లయ్య, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత స్థానాలకు..



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ అగస్టీన్‌రెడ్డి



డాన్స్ చేస్తున్న విద్యార్థులు

జనగామ: విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ అలవాటు చేసుకుని.. అధ్యాపకులు, తల్లిదండ్రులు చూపించిన బాటలో నడిస్తే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్, ఫాదర్ టి.అగస్టీన్‌రెడ్డి అన్నారు. జనగామ మండలం యశ్వంతాపూర్ క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి, రెండో సంవత్సరం చదువుకుంటున్న విద్యార్థులు మంగళవారం ఫ్రెషర్స్ డేను నిర్వహించారు. ఈ వేడుకల్లో అగస్టీన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పిల్లలపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చాలన్నారు. కష్టపడి చదువుకుంటూ సమాజం గౌరవించే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. దేశ అభివృద్ధిలో సీజేఐటీ విద్యార్థుల పాత్ర మరింత ఉండాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు ఉన్నారు. ఫ్రెషర్స్ డేను పురస్కరించుకుని పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పట్టాదారులకు స్థలం కేటాయించండి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

జనగామ రూరల్: జనగామ పట్టణంలోని బిల్లా నంబర్‌లో పట్టాలు ఇచ్చిన పేదలకు వెంటనే స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం జనగామ మండలం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తహసీల్దార్ రవీందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అధికారులు వెంటనే స్పందించి ఇంటి స్థలాలు ఇవ్వాలని, లేని పక్షంలో ఎర్రజెండా ఆధ్వర్యంలో తామే ఆక్రమించుకొని గుడిసెలు వేసి పేదలకు పంచుతామని అన్నారు. ధర్నాలో ఆది సాయన్న, మంగళంపల్లి జనార్దన్, సోమయ్య, మధు, పెద్ద మైసయ్య, సుధాకర్‌రెడ్డి, వెంకటాద్రి, నాగరాజు, వరలక్ష్మి, యాదలక్ష్మి, విజయ, జ్యోతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

'ఐలమ్మ' స్మృతి వనం ఏర్పాటు చేయాలి



సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

పాలకుర్తి: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల ఐలమ్మ పేరుతో పాలకుర్తిలో స్మృతి వనం ఏర్పాటు చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి రాజు నరేష్ కోరారు. మంగళవారం నియోజకవర్గం కేంద్రం పాలకుర్తిలోని ఐలమ్మ స్మారక భవనం వద్ద నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు చిట్యాల సమ్మయ్య అధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక వృత్తిదారుల సంఘం నాయకులు జిల్లా నాయకులు ఏదునూరి మదార్, చిట్యాల సోమన్న, జ్యోతి యాదగిరి, వేము రాములు, కొన్నె యాకయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరావాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య



దేవరుప్పుల: వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఖమ్మంలో బుధవారం నిర్వహించనున్న బీఆర్‌ఎస్ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. ఖమ్మం సభను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధమండలాల ముఖ్య నాయకులతో మంగళవారం సాయంత్రం సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. దేశ రాజకీయాలను మలుపుతిప్పేలా ఖమ్మం బహిరంగ సభ నిర్వహిస్తున్నారని అన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మారపాక రవి, మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, నాయకులు అజయ్‌రెడ్డి, మాచర్ల గణేష్, జయపాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తోట సత్యం, గట్టు రమేష్, గట్టు మనోహర్, చిగురు సరిత, లకావత్ చిరంజీవినాయక్, ప్రసాద్, మల్లేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థుల పాత్ర కీలకం

తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు, యువత పాత్ర కీలకమైందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్‌వీ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎమ్మెల్యే రాజయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ ఘన్‌పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవినాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. జెడ్పీటీసీ మారపాక రవి, వ్యవసాయ మార్కెట్‌చైర్మన్ గుజ్జరి రాజు, ఘన్‌పూర్ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, అజయ్‌రెడ్డి, సత్యం, రమేష్, యాదగిరి, రమేష్, హరీష్, సురేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఖమ్మం సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

దేవరుప్పుల : దేశ రాజకీయాల్లో సీఎం కేసీఆర్ నాయకత్వాన బీఆర్‌ఎస్ పాత్ర కీలకం కానుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఖమ్మం బీఆర్‌ఎస్ బహిరంగ సభకు జనసమీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం సింగరాజుపల్లిలో సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. దేవరుప్పుల మండలం నుంచి వంద కార్లతో సభకు తరలివెళ్లేందుకు తీర్మానం చేశారు. నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేషమ్, విక్రమ్ రెడ్డి, ఫాక్స్ చైర్మన్ రమేష్ రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, మల్లికార్జున్, అర్జున్, కొల్లూరి సోమయ్య , సోమనర్సయ్య, మార్కెట్ డైరెక్టర్ కుతాటి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

కొడకండ్ల: ఖమ్మంలో బుధవారం జరిగే బీఆర్‌ఎస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తరలివెళ్లి విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని, దేశ చరిత్రను మార్చగలిగేలా ఖమ్మం సభ చరిత్రలో నిలువనుందని ఆయన అన్నారు.

జ్యోతిబసు స్ఫూర్తితో ఉద్యమించాలి



జనగామ రూరల్: కార్మికవర్గ పక్షపాతి, పేద ప్రజల ఆశాజ్యోతి జ్యోతిబసు స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చందు అన్నారు. మంగళవారం పట్టణ కార్యదర్శి జోగుప్రకాష్ ఆధ్వర్యంలో జ్యోతిబసు వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవ చేశారని, 5 సార్లు ముఖ్యమంత్రిగా పని చేసి పొలిట్‌బ్యూరో నిర్ణయం వల్ల దేశ ప్రధాని పదవిని సైతం వదులుకున్న గొప్ప నిరాడంబరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గంగాపురం మహేందర్, కె సాయిప్రకాష్, గణేష్, సురేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.